ఈనాడు ఎన్ఆర్ఐ

## డాలస్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



టెక్సాస్: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను అమెరికాలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్(ఎంజీఎంఎన్‌టి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐ.ఎ.ఎన్.టి. నేతృత్వంలో గాంధీ శాంతి యాత్రను నిర్వహించారు. అందరూ తెల్లటోపీలు, తెల్ల దుస్తులు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంజిఎంఎన్‌టి డైరెక్టర్ షబ్నమ్ మౌద్గిల్ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం సంస్థ సెక్రెటరీ రావు కల్వల అతిథులందరికీ ఆహ్వానం పలికారు.



ఈ కార్యక్రమానికి సంస్థ కో-ఛైర్మన్ జాన్ హేమండ్, ఐ.ఎ.ఎన్.టి అధ్యక్షుడు సల్మాన్ ఫర్షోరి హజరై మాట్లాడారు. ప్రత్యేక అతిథిగా ఇర్వింగ్ నగర మేయర్ ప్రొటెం ఆలన్ మేఘర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంజిఎంఎన్టి ఛైర్మన్ డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యమని, గాంధీ ఎలాంటి ఆయుధాలను ఉపయోగించకుండా భారత స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఆయన నిరాడంబరత, నిజాయతీలే ఇందుకు నిదర్శనమన్నారు. అనంతరం సభ్యులంతా కలిసి పావురాలను ఎగురవేశారు. ఈసందర్భంగా ఐ.ఎ.ఎన్.టి కార్యదర్శి బి.ఎన్ తమ సభ్యులకు, వాలంటీర్లకు, మీడియాకు, పోలీస్ సిబ్బందికి, ఇర్వింగ్ నగర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని వివరాల కోసం www.mgmnt.orgను సంప్రదించండి

!